4) ముఖారి

ప|| అతిసులభం బిది యందరిపాలికి | గతియించి శ్రీపతి కైంకర్యంబు ||

చ|| పాలసముద్రము బలిమి దచ్చి కొని- | రాలరి దేవత లమృతమును |
నాలుక నిదె హరినామపుటమృతము | యేల కానరో యిహపరసుఖము ||

చ|| అడరి బాతిపడి యవని దేవతలు | బడివాయరు యజ్ఞ భాగాలకు |
విడువక చేతిలో విష్ణుప్రసాదము | కడిగడియైనది కానరుగాని ||

చ|| యెక్కుదురు దిగుదు రేడులోకములు | పక్కన దపముల బడలుచును |
చిక్కినాడు మతి శ్రీవేంకటేశ్వరు- | డిక్కదితుదుపద మెఱుగరుగాన ||